క్లుప్తంగా

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



కౌతాళం: మండలంలోని ఆంజనేయ స్వామి ఆలయాల్లో శనివారం భక్తులు అధికంగా తరలి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అగసలదిన్నె గ్రామంలో వెలసిన, బుడుములదొడ్డిలో, ఎరిగేరిలో వెలసిన పులిగట్టు ఆంజనేయస్వామి దేవాలయాల్లో స్వామికి విశేష పూజలు చేపట్టారు. తెల్లవారుజామున అర్చకులు స్వామికి సుప్రభాతసేవ, మహామంగళహారతి, ఆకుపూజ, పంచామృతాభిషేకం పూజలు జరిపించారు.

అన్నదాన పథకానికి విరాళం



దాతను సన్మానించిన దృశ్యం

కౌతాళం: ఉరుకంద ఈరన్న స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి శనివారం భక్తులు రూ.50 వేలు విరాళంగా అందజేశారని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వాణి, ట్రస్టుబోర్డు చైర్మన్ నాగరాజ్‌గౌడ్ తెలిపారు. బళ్లారికి చెందిన అమజప్ప, రవికుమార్ కుటుంబ సభ్యులు రూ.50వేలను ఆలయ కార్యాలయంలో అందజేయగా, దాతలకు ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేయించి ప్రసాదం, శేష వస్త్రాలు, బాండు అందజేశారు.

అభ్యసన సామర్థ్యాలను మెరుగు పరచాలి



బాలిక పఠన సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ నాగేశప్ప

కోసిగి : పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగు పరచాలని ఎంఈఓ నాగేశప్ప ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం స్థానిక హిందూ గర్ల్స్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. 3,4,5వ తరగతుల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యేలా బోధన చేయాలని చెప్పారు. హెచ్ఎం సంజన్న,ఉపాధ్యాయులు ఉన్నారు.

నూతన వేడుకలను ప్రశాంతంగా జరుపుకోండి



డీఎస్పీ శివ నారాయణస్వామి

ఆదోనిఅర్బన్: నూతన సంవత్సరం వేడుకలను పట్టణ ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని డీఎస్పీ శివనారాయణస్వామి తెలిపారు.శనివారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 31వ తేదీ సందర్భంగా రాత్రి పూట యువకులు అతిగా మద్యం సేవించడం, బైక్‌లపై విన్యాసాలు చేయడం, రోడ్లపై కేక్‌లు కట్ చేయడం, ట్రిపుల్ రైడింగ్ లాంటివి చేయరాదని సూచించారు. బైక్‌లకు సైలెన్సర్‌లు తొలగించి అతి శబ్దం చేయడం వంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆంక్షలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



మాట్లాడుతున్న సీఐ శ్రీనివాసులు

మంత్రాలయం : నూతన సంవత్సర వేడుకల్లో పోలీసుల ఆంక్షలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ శ్రీనివాసులు హెచ్చరించారు. శనివారం స్థానిక సర్కిల్ పోలీస్ స్టేషన్‌లో గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ 31వ తేదీ ఇయర్ ఎండింగ్ పేరుతో రాత్రి వేళల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం నిషేధమన్నారు. శబ్దాలు చేస్తూ బైకు రైడింగ్‌లు చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంటుందని చెప్పారు. సమావేశంలో ఎస్ఐలు వేణుగోపాల్‌రాజు, కిరణ్‌బాబు పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

ఆదోనిరూరల్: రాజమండ్రిలో జనవరి 8, 9, 10వ తేదీల్లో జరిగే ఏపీ రైతు సంఘం 18వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లక్ష్మీరెడ్డి, రాష్ట్ర సమితి సభ్యుడు బసాపురం గోపాల్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని ఏఐవైఎఫ్ కార్యాలయంలో సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు నరసప్ప, యల్లప్ప ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. లక్ష్మీరెడ్డి, గోపాల్ మాట్లాడుతూ మహాసభలకు ముఖ్య అతిథులుగా ఆలిండియా కిసాన్ సభ అధ్యక్ష, కార్యదర్శులు అంజన్‌కుమార్, రావుల వెంకయ్య, ఏపీ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రామచంద్రయ్య, కె.వి.ప్రసాద్ పాల్గొంటారని చెప్పారు. పట్టణ అధ్యక్షుడు రమేష్, పరశురాం, కృష్ణమూర్తి, రంజిత్‌గౌడ్ పాల్గొన్నారు

సైనికుల్లా శ్రమిద్దాం

- ఎన్నికల్లో పార్టీ విజయమే ధ్యేయంగా పనిచేద్దాం
- పథకాలు, అభివృద్ధిపై ప్రజలకు అవగాహన కల్పించండి
- కౌతాళం సంక్షేమాభివృద్ధికి రూ.600 కోట్లు ఖర్చు చేశాం
- ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి



సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు,



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి

మంత్రాలయం/కౌతాళం : పార్టీ విజయం కోసం నాలుగు నెలల పాటు ప్రతిఒక్కరూ సైనికుల్లా శ్రమిద్దామని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కౌతాళం మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మండలంలోని ప్రజా ప్రతినిధులు, వలంటీర్లుతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన ప్రతి పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే గ్రామాల్లో మన ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వారికి వివరించాలన్నారు. ప్రజల సంక్షేమం కోసం జగనన్న పడుతున్న తాపత్రయాన్ని క్షుణ్ణంగా తెలియజేయాలని చెప్పారు. వెనకబడిన ప్రాంతం కావడంతో సీఎం జగనన్నను సంప్రదించగా ప్రతి సచివాలయానికి అదనంగా రూ.20 లక్షలు కేటాయించారన్నారు. కౌతాళం మండలంలో సంక్షేమం, అభివృద్ధికి రూ.600 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. ప్రాధాన్యతా క్రమంలో గ్రామీణ రోడ్లను సైతం నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదోని ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ కింద పంచాయతీరాజ్ నుంచి మరో రూ.2 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. వలంటీర్లు కృతజ్ఞతగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామీణుల కష్టాలను తీర్చాలన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు రాబోయే ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా శ్రమించాలన్నారు. టీడీపీ నేత తిక్కారెడ్డి ఎంతగా తప్పుడు ప్రచారం చేసుకున్నా గెలువడం కష్టమేనన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు వై.జయమ్మ, మండల కన్వీనర్ ప్రహ్లాదాచారి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దాట్ల కృష్ణంరాజు, వైస్ ఎంపీపీ రామలింగయ్యస్వామి, నాయకులు వీరసేనారెడ్డి, ఏకాంబరరెడ్డి, మఠ్రిగౌడ్, చౌదరి బసవరాజు, దాట్ల సుబ్బరాజు, గురరాఘవేంద్రారెడ్డి, సర్పంచు పాల్‌దినకర్, ఎంపీడీఓ సుబ్బరాజు, తహసీల్దార్ రామేశ్వరరెడ్డి, హౌసింగ్ డీఈ లాల్‌కృష్ణ, పీఆర్ డీఈ అశ్వత్థామ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

ఆదోనిరూరల్: మున్సిపల్ ఇంజినీరింగ్ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఎన్ఎంఆర్‌లను క్రమబద్ధీకరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పి.రాధాకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు పి.ఈరన్న, పట్టణాధ్యక్షుడు తిప్పన్న కోరారు. శనివారం నాలుగోరోజు స్థానిక పంప్‌హౌస్ వద్ద ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ ఇంజినీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. అలాగే కార్మికులకు యూనిఫాం ఇవ్వాలని, 101 పద్దు కింద వేతనాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులు, సీఐటీయూ నాయకులు కరెప్ప, సోమన్న, అహ్మద్, మూర్తి, ఈరన్న పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో వృద్ధుడు మృతి

ఆదోని సెంట్రల్: పట్టణంలోని రైల్వే స్టేషన్లో వృద్ధుడు మృతి చెందాడు. మృతుడి పేరు బోయ ఆంజనేయులు, తండ్రి పేరు బోయ మునయ్య, బీసీ కాలనీ పెద్దతుంబళం గ్రామం అనే అడ్రస్‌తో ఆయన వద్ద ఆధార్ కార్డు ఉందని ఆదోని రైల్వే పోలీసు హెడ్ కానిస్టేబుల్ సర్వేశ్వరరావు శనివారం తెలిపారు. ఎవరికైనా వివరాలు తెలిస్తే సెల్ 9010424527 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

పేదల సొంతింటి కల సాకారం



19వ వార్డులో మహిళలకు పట్టాలు పంపిణీ చేస్తున్న మనోజ్‌కుమార్‌రెడ్డి

ఆదోనిటౌన్: నియోజకవర్గంలో పేదల సొంతింటి కల సాకారం కాబోతోందని యువనేత మనోజ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని 19వ వార్డు ఆర్టీసీ కాలనీలోని 70 మంది పేద మహిళలకు ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. వార్డు ఇన్‌చార్జ్ మధు, నాయకులు మొండి మల్లయ్య, టెలిఫోన్ చంద్ర పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు రోడ్డు ప్రమాదాలు, వివిధ రకాల జబ్బులతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్నారు. ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిని కలిసి జబ్బుల వివరాలను వివరిస్తూ తమకు సాయం చేయాలని అభ్యర్థించారు. దీంతో ఆయన ఫైనాన్షియల్ అసిస్టెంట్స్ ప్రోగ్రాం కింద ఆర్థిక సాయం రెఫర్ చేశారు. ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని మంజూరు చేసింది. మొత్తం రూ.6.20 లక్షల చెక్కులను బాధితులకు పార్టీ కార్యాలయంలో మనోజ్‌కుమార్‌రెడ్డి శనివారం పంపిణీ చేశారు. శివశంకర్‌నగర్‌కు చెందిన ఎం.డి.చైతన్యకు రూ.2.80 లక్షలు, పట్టణానికి చెందిన పీరన్ అతావుల్లాకు రూ.40 వేలు, పెద్దహరివాణం గ్రామానికి చెందిన కలగర్రి నాగమ్మకు రూ.2.50 లక్షలు, మరో ఇద్దరికి చెక్కులు పంపిణీ చేశారు. నాయకులు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి,చలపతి, చిన్న, మధు, దుర్గేష్, వెంకటేష్, అంజి పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో తిరుప్పావడ సేవ



లక్ష్మీనారాయణ ఉత్సవమూర్తులకు తిరుప్పావడ సేవ నిర్వహించిన దృశ్యం

ఆదోనిఅర్బన్: పట్టణంలోని వెంగళాపురం ఆంజనేయస్వామి దేవస్థానంలో ధనుర్మాసం సందర్భంగా శనివారం తిరుప్పావడ సేవ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తబృందం ఆధ్వర్యంలో వేకువజామున భూదేవి, శ్రీదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి, ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం లక్ష్మీనారాయణస్వామి ఉత్సమూర్తులను విశేషంగా అలంకరించి ప్రత్యేకంగా చేసిన తిరుప్పావడ నైవేద్యంతో ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా భక్తులు విష్ణు సహస్ర నామావళి పారాయణం చేశారు.

2న ముగ్గుల పోటీలు

ఆదోనిఅర్బన్: ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోపా), మహిళా విభాగ్, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో జనవరి 2వ తేదీన ఉదయం 9 గంటలకు స్థానిక ఎస్‌కేడీ కాలనీలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ముగ్గుల పోటీలను నిర్వహిస్తామని పట్టణ అవోపా అధ్యక్షులు వంకదారి శ్రీనాథ్‌గుప్త, డైమండ్ రఘు తెలిపారు.శనివారం వారు స్థానిక పాఠశాల ఆవరణలో మాట్లాడుతూ విజేతలకు నగదు బహుమతి, మెమొంటో అందజేస్తామన్నారు. పాల్గొనే వారు 1వ తేదీలోపు నమోదు చేయించుకోవాలని చెప్పారు. వివరాలకు సెల్ 9849478178, 944041890 నంబర్‌లలో సంప్రదించాలన్నారు. సమావేశంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ డాక్టర్ గోపీనాథ్, కార్యదర్శి మిర్యాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ మండల కమిటీలో చోటు

ఆదోనిటౌన్: వైఎస్సార్‌సీపీ మండలం, క్లస్టర్ కమిటీలను పార్టీ కేంద్ర కమిటీ శనివారం ప్రకటించింది. పార్టీ ఆదోని మండల కమిటీ అధ్యక్షుడిగా విశ్వనాథగౌడ్, ఉపాధ్యక్షులుగా జాలిమంచి శేఖర్, గొల్ల భీమయ్య, జనరల్ సెక్రటరీలుగా పెద్దహరివాణం చంద్రారెడ్డి, ధణాపురం ఈరన్నగౌడ్ శ్రీనివాసులు, సెక్రటరీలుగా గణేకల్ ధర్మన్న, కుప్పగల్ చిన్నారెడ్డి, బల్లేకల్ శివయ్య, దొడ్డనకేరి శివ, కపటి కడబూరప్ప, నూర్‌తో పాటు, ఎగ్జిక్యూటివ్ సభ్యులను నియమించారు. ఆదోని మండల క్లస్టర్-1 పార్టీ కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖరయ్య (మమ్మత్తుస్వామి), ఉపాధ్యక్షులుగా వీరభద్రారెడ్డి, మహ్మద్‌హుసేన్, జనరల్ సెక్రటరీలుగా అబ్దుల్‌సాదిక్, వి.కె.జైపాల్, కురువ రాజు, ఆదోని మున్సిపాలిటీ క్లస్టర్-2 అధ్యక్షుడిగా బోయ దేవా, ఉపాధ్యక్షులుగా వీరభద్రారెడ్డి, సునార్ అబ్దుల్ ఖాదర్, జనరల్ సెక్రటరీగా సందీప్‌రెడ్డి, మేదారి నల్లారెడ్డి, గాజుల నాగరాజ్‌తో పాటు ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లను నియమిస్తూ పార్టీ కార్యాలయం నుంచి ఆదేశాలు అందాయి.



దేవా,



విశ్వనాథగౌడ్

కౌతాళం: వైఎస్సార్‌సీపీ మండల నూతన కమిటీని పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం ప్రకటించింది. మండల అధ్యక్షుడిగా ప్రహ్లాదాచారి, ఉపాధ్యక్షులుగా రామన్నగౌడ్, ఏకాంబర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చెన్నబసవ, అవతారం, నరసింహ, ట్రెజరర్‌గా రాఘవేంద్రరెడ్డి, కార్యదర్శులుగా మంజునాథ్, బోయ బంగారయ్య, నాగభూషణ్‌గౌడు, వీరన్నగౌడ్, అనిల్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా శివరాం, సుధీర్‌రెడ్డి, గోపాల్ రెడ్డి, కోటీమంజూ, నర్సప్ప, నీలకంఠరెడ్డి, గురునాథ్ రెడ్డి, బసవరాజ్, బసవరాజ్‌గౌడ్, లింగన్నగౌడ్, ఎల్లప్ప, శరణబసప్ప, ధర్మన్న, నర్సాన్నగౌడ్, నరసింహులును నియమించారు.

విద్య, ఉపాధి అవకాశాలు కల్పించాలి

ఆదోని సెంట్రల్: అందరికీ విద్య, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు కోరారు. ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల ఆవరణలో శనివారం సంఘం జెండా ఆవిష్కరించారు. పట్టణ అధ్యక్షుడు గౌస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 1970 డిసెంబర్ 30,31 తేదీల్లో ప్రజాస్వామ్యం, సోషలిజం నినాదంతో కేరళలోని త్రివేండ్రంలో ఎస్ఎఫ్ఐ ఆవిర్భవించిందని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు విద్య, ఉపాధి అంశాలపై నిరంతరం పోరాటం సాగిస్తుందని చెప్పారు. నాయకులు, నాగరాజు, గణేష్, శశిధర్, సూరి, రాజు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు





కంబలదిన్ని గ్రామంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల క్యాలండర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే, కంబలదిన్నిలో సరదాగా కబడ్డీ ఆడుతున్న ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి

పెద్దకడబూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కంబలదిన్ని గ్రామంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ రాష్ట్ర యూత్ కమిటీ సభ్యుడు వై.ప్రదీప్‌రెడ్డితో కలసి ఇంటింటికీ వెళ్లి పథకాల అమలు గురించి ఆరా తీశారు. స్థానికులు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రాగా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

పగటి వేషగాళ్లు వస్తారు జాగ్రత్త..

ఎన్నికలు సమీస్తుండటంతో..నాలుగున్నర సంవత్సరాలుగా కనపడని పగటి వేషగాళ్లు గ్రామాల్లో ప్రత్యక్షమవుతారు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. కళ్లబొల్లి మాటలతో మభ్యపెట్టి సంక్షేమానికి తూట్లు పొడవాలని చూస్తున్నారని జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎవరు ఏమి చెప్పినా మరోసారి సంక్షేమ ప్రభుత్వాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాసేపు సరదాగా కబడ్డీ ఆడి ఉల్లాసపరిచారు.

అంకితభావంతో పని చేయాలి..

గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముగింపు సందర్భంగా స్థానిక సచివాలయంలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వానికి పేరు తీసుకురావడంతో పాటు ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రతిపక్షాల ఉచ్చులో పడొద్దని చెప్పారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, పెద్దకడబూరు సర్పంచ్ రామాంజనేయులు, కోసిగి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ముక్కరన్న, మాజీ ఎంపీపీ రఘురాముడు, నాయకులు రవిచంద్రరెడ్డి, శివారెడ్డి, గజేంద్రరెడ్డి, అర్లప్ప, నరసప్ప, భీమన్న, మారెన్న, ఆంజనేయ, ఈరన్న, అశ్లయ్య, పెద్ద నరసప్ప, బజారి, ఎంపీడీఓ ప్రభాకర్, తహసీల్దారు వీరేంద్రగౌడ్, పంచాయతీరాజ్ ఏఈ మల్లయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయికుమార్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి



వీరభరత్ (ఫైల్)

కౌతాళం: చికిత్స పొందుతూ కోలుకోలేక యువకుడు మృతి చెందాడు. ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయ ప్రధాన అర్చకుడిగా పనిచేస్తున్న ఈరప్పస్వామి చిన్న కుమారుడు వీరభరత్ (19) ఈనెల 12న కర్ణాటకలోని శక్తినగర్ వద్ద ప్రమాదానికి గురై కర్నూలులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే శనివారం కోలుకోలేక మృతి చెందాడు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వాణి, ట్రస్టుబోర్డు చైర్మన్ నాగరాజ్‌గౌడ్, అర్చక సిబ్బంది సంతాపం తెలిపారు.

ఎల్లెల్సీలో గుర్తు తెలియని శవం లభ్యం

హొళగుంద: హొళగుంద–గజ్జహల్లి మధ్యలోని తుంగభద్ర దిగువ కాలువ (ఎల్లెల్సీ)లో శనివారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. ఏడు మోరీల బ్రిడ్జ్ వద్ద సుమారు 40 ఏళ్ల వ్యక్తి శవం నీటిలో ఉండడాన్ని గ్రామస్తులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఆలూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడు నీలం రంగు కట్ బనియన్, నీలం రంగు ఫుల్ డ్రాయర్ ధరించి ఉన్నాడని, గోధుమ రంగు ఫుల్ హ్యాండ్ షర్ట్ ధరించి ఉన్నాడని ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. వీఆర్ఓతో పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

ప్రజలు మెచ్చేలా పాలన



మహిళకు సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న వై.జయమ్మ

కౌతాళం : నవరత్నాల పథకాల అమలుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలు మెచ్చేలా పాలన సాగిస్తున్నారని కాచాపురం సర్పంచ్ వై.జయమ్మ పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక సచివాలయం-3 పరిధిలోనిక కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీవాసుల సమస్యలు తెలుసుకుంటూ సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి రంగాన్ని ప్రగతి బాట పట్టించిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. ముఖ్యంగా మహిళా సంక్షేమం, మహిళా భద్రత, మహిళలకు చట్టసభల్లో స్థానం కల్పించారని గుర్తు చేశారు. సచివాలయం పరిధిలో త్వరలోనే రూ.40 లక్షలు వెచ్చించి సీసీ డ్రెయినేజీలు, రోడ్లు వేస్తామని హామీ ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ప్రహ్లాదాచారి, వైస్ ఎంపీపీ రామలింగయ్యస్వామి, సర్పంచు పాల్‌దినకర్, జేసీఎస్ కన్వీనర్ వెంకట్రామిరెడ్డి, నాయకులు దాట్ల సుబ్బరాజు, గురురాఘవేంద్రారెడ్డి, వడ్డె రాము, ఎంపీడీఓ సుబ్బరాజు, పీఆర్ డీఈ అశ్వత్థామ, ఏఈ శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

వ్యక్తిగత విమర్శలు తగవు



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు లింగప్ప

హాలహర్వి: టీడీపీ నాయకులు వ్యక్తిగత విమర్శలు చేయడం తగదని జెడ్పీటీసీ సభ్యుడు లింగప్ప, వైఎస్సార్‌సీపీ నేత రాజశేఖర్ అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడారు. హాలహర్విలో సీసీరోడ్డు నిర్మాణం విషయంపై టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ భీమప్పచౌదరిపై వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదన్నారు. సీసీ రోడ్డు నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు, అవినీతికి ఆస్కారం లేకుండా పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. మండలంలో సుమారు రూ.40 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. టీడీపీ నాయకులకు అక్రమాలు, అవినీతి చేయడం.. ఎదుటి వారిపై బురద జల్లడం అలవాటేనని ఎద్దేవా చేశారు. సమావేశంలో పార్టీ మండల కన్వీనర్ భీమప్పచౌదరి, మాజీ ఎంపీపీ బసప్ప, నిట్రవట్టి లక్ష్మన్న, రాజా, హరి పాల్గొన్నారు.

వైద్యులకు నైపుణ్యాలపై ముగిసిన శిక్షణ



ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సుధాకర్‌కు జ్ఞాపిక అందజేస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటరంగారెడ్డి

కర్నూలు(హాస్పిటల్): నేషనల్ మెడికల్ కౌన్సిల్ నిబంధనల మేరకు మూడురోజులుగా కర్నూలు మెడికల్ కాలేజీలోని మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్‌లో వైద్యులకు నిర్వహిస్తున్న బీసీఎంఈ కోర్సు శనివారం ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుధాకర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి. వెంకటరంగారెడ్డి హాజరై మాట్లాడారు. వైద్య విద్యార్థులకు ఉత్తమ బోధనను అందించేందుకు ఎప్పటికప్పుడు ఆచార్యులు అప్‌డేట్ కావాలన్నారు. వారు తప్పనిసరిగా టీచింగ్ మెలకువలు నేర్చుకోవాలని సూచించారు. అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లు పదోన్నతి పొందేందుకు ఈ కోర్సు ఉపయోగపడుతుందని చెప్పారు. దీంతో పాటు వైద్యులు తమ పబ్లికేషన్స్ సమర్పించడం, బీసీబీఆర్ టెస్ట్ ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుందన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌లో బోధనలో నైపుణ్యాలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకునేలా బోధించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎన్ఎంసీ అబ్జర్వర్ డాక్టర్ శృతి, ఎస్‌పీఎం ప్రొఫెసర్ డాక్టర్ సింధియా తదితరులు పాల్గొన్నారు.

కోవిడ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కర్నూలు (హాస్పిటల్): వాతావరణంలో వచ్చిన మార్పులతో ఇటీవల మళ్లీ వెలుగు చూస్తున్న కోవిడ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రామగిడ్డయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు గుంపులుగా లేకుండా కనీసం మూడు మీటర్ల భౌతిక దూరం పాటించాలని, మాస్కులు ధరించాలని, చేతులు తరచూ శానిటైజ్ చేసుకోవాలని సూచించారు. ఒకవేళ ఎవరికైనా దగ్గు, జ్వరం, జలుబు, తలనొప్పి వంటి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలన్నారు. పాజిటివ్ అని నిర్ధారణ అయితే వైద్యులు సూచించిన మందులు వాడుతూ హోమ్ ఐసోలేషన్‌లో వారం రోజుల పాటు ఉండాలని తెలిపారు.



ఆదోని ఆర్ట్స్ కళాశాల క్రికెట్ ఆడుతున్న దృశ్యం,



ఆర్ఆర్ లేబర్ కాలనీలో వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు,



పెద్దహరివాణంలో క్రికెట్ ఆడుతున్న క్రీడాకారులు

పోటా పోటీగా క్రీడా పోటీలు

ఆదోని సెంట్రల్: ఆడుదాం- ఆంధ్ర క్రీడలు పోటా పోటీగా సాగుతున్నాయి. పట్టణంలోని ఆదోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. క్రికెట్ అభిమానులు క్రీడాకారులను ప్రోత్సహిస్తూ కేరింతలతో హోరెత్తించారు. లేబర్ కాలనీ, అమరావతినగర్ కాలనీలోనూ క్రికెట్ పోటీలను ఏర్పాటు చేశారు. ఆయా కాలనీ వాసులు పోటీలను ఆసక్తిగా తిలకిస్తూ క్రీడాకారులను ఉత్తేజపరిచారు. సంతేకుడ్లూరు, పెద్దహరివాణం, పెద్దతుంబళం, విరుపాపురం గ్రామాల్లో వివిధ క్రీడల్లో పాల్గొన్నారు. డలు, కబడ్డీ, కోకో, వాలీబాల్, క్రికెట్, షటిల్ బ్యాట్మింటన్ పోటీలలో క్రీడాకారులు పాల్గొన్నారు. ఆడుదాం- ఆంధ్ర క్రీడా పోటీల కో ఆర్డినేటర్లు, నరసయ్య, రామన్న షెడ్యూల్ ప్రకారం పోటీలు నిర్వహిస్తున్నారు.